కల్యాణ లక్ష్మిచెక్కులు పంపిణీ చేయకపోతే

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తా

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**హైదర్‌నగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** నామీద కోపంతో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీని ఆపొద్దని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు సూచించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నెల రోజులుగా బాలానగర్, కూకట్‌పల్లి మండలాలకు చెందిన 550 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు నిలిపివేశారని, మంత్రి చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేస్తామని అధికారులు చెబుతున్నారన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసే ఆనవాయితీ ఉందన్నారు. నెలరోజులుగా మంత్రి రావడం లేదని, చెక్కులు పంపిణీ చేయడం లేదన్నారు. ఎమ్మెల్యేగా తాను రావడం అధికారులకు ఇబ్బంది అయితే, అధికారులే పంపిణీ చేయాలనీ, చెక్కులను వారి వద్ద ఉంచుకోవడం తగదన్నారు. లబ్ధిదారులు ప్రతిరోజూ క్యాంపు కార్యాలయానికి వస్తున్నారని అన్నారు. మంగళవారం ఉదయం 11 గంటల వరకు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయకపోతే తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తానని అధికారులను ఆయన హెచ్చరించారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

**కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ. 35, వంకాయ రూ. 40, బెండకాయ రూ. 40, పచ్చిమిర్చి రూ. 28, బజ్జీమిర్చి రూ. 33, కాకరకాయ రూ. 23, బీరకాయ రూ. 38, క్యాబేజీ రూ. 28, బీన్స్ రూ. 50, క్యారెట్ రూ. 60, గోబీ పువ్వు రూ. 23, దొండకాయ రూ. 40, చిక్కుడుకాయ రూ. 55, గోరుచిక్కుడు రూ. 28, బీట్‌రూట్ రూ. 45, క్యాప్సికం రూ. 65, ఆలుగడ్డ రూ. 37, కీర రూ. 21, దోసకాయ రూ. 28, సొరకాయ రూ. 20, పొట్లకాయ రూ. 23, కంద రూ. 60, ఉల్లిపొరక రూ. 45, ఉల్లిగడ్డ రూ. 45, మామిడికాయ రూ. 15-20, అరటికాయ రూ. 8-9, చామగడ్డ రూ. 35, ముల్లంగి రూ 4-5, చిలగడదుంప రూ. 35, గుమ్మడికాయ రూ. 30, నిమ్మకాయలు రూ. 50-60, మునగ కాయలు రూ. 14-16, బొప్పాయి రూ. 40, పుట్టగొడుగులు రూ. 40, ఎండుమిర్చి రూ. 220, అల్లం రూ. 160, వెల్లుల్లి రూ. 400, చింతపండు రూ. 140, పండుమిర్చి రూ. 80, ఉసిరి రూ. 60, కరివేపాకు రూ. 70, పర్వల్ రూ. 45, పల్లీకాయ రూ.70, లోబా రూ. 35, ఆ కాకరకాయ రూ. 90. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**హైదర్‌నగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** అల్లాపూర్ డివిజన్‌కు చెందిన సాయిరాం చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. అతడికి రూ. 75 వేలు మంజూరైంది. చెక్కును ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు.

## నేడు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి నియోజకవర్గానికి సంబంధించిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం ఉదయం 10 గంటలకు కేపీహెచ్‌బీలోని తహసీల్దార్ కార్యాలయంలో పంపిణీ చేయనున్నారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి హాజరవుతున్నారని కాంగ్రెస్ కూకట్‌పల్లి మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

## పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

**హైదర్‌నగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి మండల పరిధిలో నివసిస్తున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్నకు సీపీఐ మండల కార్యదర్శి కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నా ఇప్పటి వరకు ఇళ్ల కేటాయించక పోవడంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. మనోచారి, దావీద్ పాల్గొన్నారు.



మహాపడి పూజలో గురుస్వామి యలమంచిలి వెంకట సుబ్రమణ్యేశ్వరరావు తదితరులు

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మహా పడిపూజ

**కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో గురుస్వామి యలమంచిలి వెంకట సుబ్రమణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప మహాపడి పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురుస్వాములు, అయ్యప్ప మాలధారులు హాజరయ్యారు. అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. మధ్యాహ్నం అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.



మోతీనగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న జనసేన కార్యకర్తలు

## మహారాష్ట్రలో బీజేపీ కూటమి విజయంపై జనసేన ర్యాలీ

**అల్లాపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయంపై మోతీనగర్‌లో జనసేన పార్టీ నేత దుట్టి రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహారాష్ట్ర ఎన్నికల్లో తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన అన్నిచోట్ల బీజేపీ విజయం సాధించిందన్నారు. 'దుట్టి' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తులసి, ఉసిరి, మందార, జామ వంటి మొక్కలు అందజేశారు. కార్యక్రమంలో పిట్ల మనోహర్, సుదర్శన్, శోభారాజన్, సాయి వాసవి, అనూష, సాయి ప్రియ, సాయి శ్రీకాంత్, రమేష్‌రెడ్డి, డీఆర్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిగ్నల్స్ వద్ద భిక్షాటన నిషేధం : సీఐ

● ట్రాన్స్‌జెండర్ల వివరాలు సేకరిస్తున్న పోలీసులు

**బాలానగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు బాలానగర్ పోలీసులు ట్రాన్స్‌జెండర్ల సర్వే ప్రారంభించారు. స్టేషన్ పరిధిలో ఏఏ ప్రాంతాల్లో వారు నివసిస్తున్నారు, ఎంతమంది ఉంటున్నారు, ఎక్కడి నుంచి వచ్చారు, ఏం చేస్తుంటారు తదితర వివరాలను సేకరించి సీపీకి అందజేయనున్నారు. ఈ సందర్భంగా బాలానగర్ సీఐ టి. నర్సింహ రాజు మాట్లాడుతూ.. వ్యాపారులు, సాధారణ ప్రజలను వేధిస్తున్న ట్రాన్స్‌జెండర్లపై కేసు నమోదు చేస్తామన్నారు. సిగ్నల్స్, చౌరస్తాల వద్ద భిక్షాటనను నిషేధిస్తున్నామని స్పష్టం చేశారు.

## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి.. ఇద్దరి అరెస్ట్

**హైదరాబాద్ సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** వ్యభిచార గృహంపై కేపీహెచ్‌బీ పోలీసులు దాడి చేసి ఇద్దరిని అరెస్ట్ చేశారు. కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమాచారం అందడంతో పోలీసులు దాడిచేసి నిర్వాహకురాలు జి. కల్పన, కస్టమర్‌ను అరెస్ట్ చేసి మహిళను కాపాడారు. వారి నుంచి రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

# పిల్లలపై పైశాచికం

● శివారు ప్రాంతాల్లో మైనర్లపై పెరుగుతున్న అఘాయిత్యాలు
● వెలుగులోకి కొన్ని మాత్రమే..
● బాలికల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

**బాలానగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** నగర శివారు ప్రాంతాల్లో మైనర్ బాలికలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. వయస్సుతో నిమిత్తం లేకుండా అత్యాచారానికి పాల్పడుతున్నారు. పిల్లలైతే బయటకు చెప్పరనే ధీమాతో అభం శుభం తెలియని చిన్నారులను లక్ష్యంగా చేసుకుని లైంగిక వేధింపులకు ఒడిగడుతున్నారు. కొందరు పిల్లలకు తాయిలాలు ఆశ చూపించి, బెదిరించి నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకెళ్లి లైంగికంగా వేధిస్తున్నారు. అపరిచితులకంటే పరిచయం ఉన్న వారే 93 శాతం మంది ఇలాంటి దారుణాలకు ఒడిగడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో కొందరు కుటుంబ సభ్యులే ఈ దురాగతాలకు పాల్పడుతుండడం విస్తు గొలుపుతోంది. కొన్ని సంఘటనలు కుటుంబ సభ్యులు, స్థానికులు, బాధితుల ద్వారా బయటకు వస్తే.. మరికొన్ని సంఘటనలు బయటకు రావడం లేదు.

### ఫిర్యాదు చేయండిలా..

చిన్నారులు లైంగిక వేధింపులకు గురైతే సైబరాబాద్ భద్రతా కేంద్రాన్ని నేరుగా సంప్రదించి సహాయం పొందవచ్చు.
పోలీస్ - **100**
చైల్డ్‌లైన్ - **1098**
సైబరాబాద్ షీటీం వాట్సాప్ నంబరు - **9690617444**
బాలానగర్ షీటీం - **9490617349**
ఈమెయిల్:sheteam.cyberabad@gmail.com
ఫేస్‌బుక్: sheteam.cyberabad
ట్విటర్: cyberabadpolice

### అసోసియేషన్ సభ్యుడి వత్తాసు

బాలానగర్, దుండిగల్, జగద్గిరిగుట్ట తదితర ప్రాంతాలలో వెలుగు చూసిన ఈ సంఘటనలు బాలికలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తమ వారెవరో, అపరిచితులెవరో తెలుసుకోలేకపోతున్నారు. ఇటీవల బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతంలో ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన ఓ వ్యక్తికి స్థానిక అసోసియేషన్ సభ్యుడు వత్తాసు పలికాడు. బాధితురాలి తల్లిదండ్రులతో రాజీ కుదుర్చి కొంత డబ్బు ఇచ్చినట్లు సమాచారం.

ఇలాంటి సంఘటనలు కేవలం బాలానగర్ ప్రాంతంలోనే కాదు మరికొన్ని ప్రాంతాలలో వెలుగు చూస్తున్నా తమ పరువు పోతుందేమోనని బాధితుల తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదు.



### షీటీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

పిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్న నేపథ్యంలో ఇతరులు తమతో మెలిగే తీరు ఎలా ఉండాలి? వారి స్పర్శ ఎలా ఉంటే తల్లిదండ్రులకు చెప్పాలి.. లైంగిక వేధింపుల విషయంలో బాలికలకు ఎలాంటి సూచనలు చేయాలనే విషయాలను సైబరాబాద్, షీటీం పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పిల్లలు అప్రమత్తంగా ఉండేలా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలి. తమతో పెద్దలు, సన్నిహితులు, అపరిచితులు వ్యవహరించే తీరుపై అప్రమత్తంగా ఉండాలి. ఈ విషయాలపై పిల్లలకు తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని పోలీసులు చెబుతున్నారు.

### అపరిచితులతో వెళ్లొద్దు

- పెద్దలు పట్టుకునే తీరు సౌకర్యవంతంగా ఉండాలి.
- భయం, బాధ కలిగించేలా ఉండకూడదు. ఎవరైన అనవసరంగా తాకేందుకు అవకాశం ఇవ్వొద్దు.
- అపరిచితులను కౌగిలించుకోవద్దు. అలాంటి వారు కౌగిలి కోసం ప్రయత్నిస్తే తప్పనిసరిగా తిరస్కరించాలి.
- ఏదైనా అనుకోని సంఘటన జరిగితే ఎలా తప్పించుకోవాలి? లైంగిక వేధింపులకు గురయ్యే సమయంలో ఎలా వ్యవహరించాలి? అనే విషయాలను తల్లిదండ్రులు తరచూ పిల్లలకు చెబుతుండాలి.
- అనుకోని సంఘటన జరిగితే కేకలు వేస్తూ ఆ ప్రాంతం నుంచి లేదా ఆ వ్యక్తి నుంచి దూరంగా పరుగెత్తాలి.
- సమీపంలో ఎవరైనా ఉన్నారేమో గమనించి సహాయం కోసం అర్థించాలి. విషయాన్ని వెంటనే తల్లిదండ్రులకు చెప్పాలి.
- అపరిచితుల వెంట వెళ్లొద్దు.
- తెలిసిన వ్యక్తులు దూర ప్రాంతానికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తే అంగీకరించొద్దు.



### బాలికలను వేధిస్తే పోక్సో కేసు



తల్లిదండ్రులు పిల్లలపట్ల అప్రమత్తంగా ఉండాలి. స్కూల్, ట్యూషన్, మార్కెట్‌కు వెళ్లినా వారిని ఓ కంట కనిపెట్టాలి. ఎవరైనా వేధిస్తున్నట్లు తెలిస్తే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి. బాలికలను వేధిస్తున్న వారిపై పోక్సో కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం.

- నర్సింహరాజు, సీఐ, బాలానగర్

### అఘాయిత్యాలపై 9490617349కు ఫోన్ చేయండి



పిల్లలు అపరిచితుల బారిన పడకుండా అప్రమత్తంగా ఎలా ఉండాలో తల్లిదండ్రులు అవగాహన కల్పించాలి. మంచి, చెడు స్పర్శలు ఎలా ఉంటాయో వారికి వివరించాలి. అనుకోని సంఘటన జరిగితే ఎలా తప్పించుకోవాలో చెప్పాలి. అఘాయిత్యానికి గురైతే వెంటనే షీటీంకు సమాచారం ఇవ్వాలి. జీడిమెట్ల, బాలానగర్, సనత్‌నగర్, జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ల పరిధిలో సంఘటనలపై 9490617349 నంబర్‌కు ఫోన్ చేయవచ్చు.

- రమావత్ సుశీల, బాలానగర్ డివిజన్ షీటీం ఇన్‌చార్జి

# శివాలయాలు భక్తులతో కిటకిట

**బాలానగర్/ఫతేనగర్/ఓల్డుబోయినపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారికి అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు తెల్లవారు జామునుంచే ఆలయాలకు తరలిరావడంతో ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది. శివాలయాల వద్ద ఎక్కడ చూసినా భక్తుల క్యూలైన్లు కనిపించాయి. ఫతేనగర్‌లోని శివాలయం, భరత్‌నగర్‌లోని హరిహరక్షేత్రం, ఓల్డుబోయినపల్లి టీచర్స్‌కాలనీ తదితర ప్రాంతాలలోని శివాలయాలు, బాలానగర్ ఫిరోజ్‌గూడ, హెచ్ఏఎల్ కాలనీ, వినాయకనగర్, కల్యాణ్‌నగర్ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. ఓల్డుబోయినపల్లి డివిజన్ టీచర్స్ కాలనీ ఆంజనేయస్వామి ఆలయంలోని శివయ్యకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారిని సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకుడు మక్కల నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



టీచర్స్ కాలనీలో ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహయాదవ్ తదితరులు



భరత్‌నగర్ హరిహరక్షేత్రంలో పూజలు చేస్తున్న అయ్యప్ప భక్తులు





బాలానగర్ శివాలయంలో పూజలు చేస్తున్న మార్వాడీలు, ఓల్డుబోయినపల్లిలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు



ఫతేనగర్ శివాలయంలో స్వామి వారికి అన్నాభిషేకం చేసిన భక్తులు



భరత్‌నగర్ హరిహర క్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు





వివేకానందనగర్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అన్నదానం, కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

వెనుకబడిన ఆర్యవైశ్యులకు

## అండగా ఉందాం

**కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** కార్తీకమాసాన్ని పురస్కరించుకొని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం, కూకట్‌పల్లి మండల ఆర్యవైశ్య సంఘం సంయుక్తాధ్వర్యంలో మదీనాగూడ దీప్తిశ్రీనగర్‌లో సోమవారం కార్తీక వనభోజనాలు నిర్వహించారు. అతిథులుగా ఎమ్మెల్యే దన్నాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ బొగారపు దయానంద్, సీడ్వెల్ కార్పొరేషన్ ఎండీ బండారు సుబ్బారావు, ఉప్పల శ్రీనివాస్, కోలేటి దామోదర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. ఆర్థికంగా వెనకబడిన వారికి అండగా ఉందామని తీర్మానించారు. వేలాదిమంది ఆర్యవైశ్యులను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన నిర్వాహకులు చెరుకు కుమారస్వామి, ఉప్పల చంద్రశేఖర్, దుద్దెళ్ల పుల్లయ్య గుప్తాను వారు అభినందించారు.



వనభోజన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న అతిథులు



అతిథులను సన్మానిస్తున్న నిర్వాహకులు

## పాఠశాలల్లో సదుపాయాలను మెరుగుపరచండి

● అధికారులకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం

**హైదరాబాద్ సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** హైదరాబాద్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో సదుపాయాలను మెరుగుపరచాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. హాస్టళ్లలో శానిటేషన్, కిచెన్, స్టోర్‌రూమ్‌ల నిర్వహణ బాగుండాలని, లేదంటే వార్డెన్లు, ప్రిన్సిపాళ్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం వసతి గృహాల నిర్వహణపై వార్డెన్లు, ప్రత్యేక అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్, స్టోర్‌రూమ్, భోజనశాల, వంటగది నిర్వహణ పనితీరుపై వంద మార్కులు కేటాయించామని, 75 శాతం కంటే తక్కువ వచ్చిన వార్డెన్లు, ప్రిన్సిపాళ్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనితీరు మెరుగుపరచుకోని అధికారులను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ప్రత్యేక అధికారులు ప్రతివారం తమకు కేటాయించిన హాస్టళ్లను తనిఖీచేసి నివేదిక అందజేయాలని కలెక్టర్ సూచించారు.



టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ఓయూ గేట్లు రాత్రి తొమ్మిది వరకు ఓపెన్

**హైదరాబాద్ సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన గేట్లను రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంచాలని భద్రతా సిబ్బందిని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ ఆదేశించారు.

అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థుల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వీసీ కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. వర్సిటీ ప్రధాన గేట్లు (ఎన్‌సీసీ, పోలీస్‌స్టేషన్ వైపు) రాత్రి 8 గంటలకు మూసివేస్తుండగా.. తాజా నిర్ణయంతో మరో గంట అదనంగా వాహనాల రాకపోకలకు అవకాశం కల్పించారు. రామంతాపూర్ వైపున ఉన్న రవీంద్రనగర్ నుంచి కాలినడక ద్వారా రాకపోకలకు ఉదయం, సాయంత్రం కొంత వెసులుబాటు కల్పించారు.

ఓయూలో పలు నిర్మాణాలు జరుగుతుండడంతో అక్కడ నివసిస్తున్న కూలీల పిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు వీలుగా ఆ సమయానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

# ఓటీఎస్ పథకాన్ని వినియోగించుకోండి

● వాటర్ వర్క్స్ గాయత్రీనగర్ సెక్షన్ మేనేజర్ అన్వేత్‌కుమార్

ఇంటర్వ్యూ... ఈ



**అల్లాపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్‌వర్క్స్ అండ్ సివరేజ్ బోర్డు ఇటీవల ప్రవేశపెట్టిన వన్ టైం సెటిల్‌మెంట్ స్కీమ్(ఓటీఎస్)ను వినియోగదారులు ఉపయోగించుకోవాలని వాటర్‌వర్క్స్ గాయత్రీనగర్ సెక్షన్ మేనేజర్ అన్వేత్‌కుమార్ సూచించారు. నీటి వినియోగానికి సంబంధించి పాత బకాయిలు, అరియర్స్ పెనాల్టీలు, స్కీమ్ గడువు, నీటి సరఫరా తదితర విషయాలను 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు.

**ఓటీఎస్ స్కీమ్ యొక్క ఉద్దేశం ఏమిటి?**

వివిధ కారణాలతో గతంలో నీటి బిల్లులు చెల్లించలేకపోయిన వారికి ఈ స్కీమ్ మంచి అవకాశం. ఈ స్కీమ్ ప్రకారం ఈనెల 30వ తేదీలోపు బకాయిలు చెల్లించాలనుకునే వారికి జలమండలి ఆఫర్‌ను ప్రకటించింది. పాత బకాయిలపై జరిమానా ఉండదు.

**స్కీమ్ గడువు పెంచే ఉద్దేశం ఉందా?**

అధికారులు నిర్దేశించిన గడువు అక్టోబరు నెలాఖరుతో అయిపోయింది. వినియోగదారుల విన్నపాల నేపథ్యంలో నవంబరు నెలాఖరు వరకు పెంచారు.

**బకాయిలు చెల్లించకపోతే ఏ చర్యలు తీసుకుంటారు?**

సివరేజ్ కనెక్షన్ తొలగిస్తాం.

**గాయత్రీనగర్ సెక్షన్ పరిధిలో ఎంతమంది వినియోగదారులున్నారు?**

7,600 మందికిపైగా ఉన్నారు.

**చాలామంది దుకాణాల్లో వాటర్ టిన్‌లను కొనుక్కుంటున్నారు. దీనిపై మీరేమంటారు?**

జలమండలి సరఫరాచేసే నీరు అనేక దశల్లో శుద్ధి చేయబడుతుంది. కొనుక్కుంటున్న నీటిలో నాణ్యత ఎంత ఉందో చెప్పలేం.



విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్, రవికుమార్‌యాదవ్

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

**చందానగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** క్రమశిక్షణ, మెరుగైన విద్యాబోధన అందించడంలో సరస్వతీ విద్యామందిర్ పాఠశాల యాజమాన్యం ముందజలో ఉంటారని మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ అన్నారు. సోమవారం సందరయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సరస్వతీ విద్యామందిర్ పాఠశాలలో నోట్ పుస్తకాల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. ప్రతి ఏడాది ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.



బాలోత్సవం పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

## 6,7 తేదీల్లో బాలోత్సవం

**రాయదుర్గం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డిసెంబరు 6,7 తేదీల్లో తెలంగాణ బాలోత్సవం పిల్లల జాతర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం పోస్టర్ ఆవిష్కరించారు. విద్యార్థుల నైపుణ్యం, సృజనాత్మకతను వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న ఈ బాలోత్సవం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పలు పాఠశాలల్లో నవంబరు 26 నుంచి స్కూల్ స్థాయిలో పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు 6,7 తేదీల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

## ఓయూ గేట్లు రాత్రి తొమ్మిది వరకు ఓపెన్

**హైదరాబాద్ సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన గేట్లను రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంచాల్సిందిగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం.కుమార్ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థుల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వీసీ కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉస్మానియా వర్సిటీ ప్రధాన గేట్లు (ఎన్‌సీసీ వైపు, పోలీస్‌స్టేషన్ వైపు) రాత్రి 8 గంటలకు మూసివేస్తుండగా... తాజా నిర్ణయంతో మరో గంట అదనంగా వాహనాల రాకపోకలకు అవకాశం కల్పించారు. రామంతాపూర్ వైపుగా ఉన్న రవీంద్రనగర్ కాలినడక ద్వారం నుంచి కూడా రాకపోకలకు ఉదయం, సాయంత్రం కొంత వెసులుబాటు కల్పించారు. ఓయూలో పలు నిర్మాణాలు జరుగుతుండడంతో అక్కడే నివాసముంటున్న కూలీల పిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు వీలుగా పాఠశాల సమయానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

### కల్యాణ లక్ష్మిచెక్కులు పంపిణీ చేయకపోతే

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తా

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**హైదర్‌నగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** నామీద కోపంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీని ఆపొద్దని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు సూచించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నెల రోజులుగా బాలానగర్, కూకట్‌పల్లి మండలాలకు చెందిన 550 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు నిలిపివేశారని, మంత్రి చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేస్తామని అధికారులు చెబుతున్నారన్నారు. కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసే ఆనవాయితీ ఉందన్నారు. నెలరోజులుగా మంత్రి రావడం లేదని, చెక్కులు పంపిణీ చేయడం లేదన్నారు. ఎమ్మెల్యేగా తాను రావడం అధికారులకు ఇబ్బంది అయితే, అధికారులే పంపిణీ చేయాలనీ, చెక్కులను వారి వద్ద ఉంచుకోవడం తగదన్నారు. లబ్ధిదారులు ప్రతిరోజూ క్యాంపు కార్యాలయానికి వస్తున్నారని అన్నారు. మంగళవారం ఉదయం 11 గంటల వరకు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయకపోతే తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తానని అధికారులను ఆయన హెచ్చరించారు.

## లారీని ఓవర్‌టేక్ చేయబోయి ప్రమాదం

**ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు**

**కవాడిగూడ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** ముందు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేస్తుండగా ద్విచక్రవాహనం అదుపుతప్పి కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వీరిలో ఒకరికి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ గాంధీ ఆసుపత్రిలో మృతి చెందాడు. ఈ ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సింగాడికుంటలోని ఎస్‌వీ వైన్స్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున రెండుగంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. గాంధీనగర్ సీఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. దమ్మాయి గూడకు చెందిన శివ, రాజు, ప్రశాంత్(19)లు హోండా హార్నెట్ (టీఎస్ 08 జేయూ 4316) ద్విచక్రవాహనంపై ముగ్గురు సోమవారం తెల్లవారుజామున లోయర్ ట్యాంక్‌బండ్ నుంచి వెళుతుండగా సింగాడికుంట ఎస్‌వీ వైన్స్ వద్దకు రాగానే ముందు వెళ్తున్న లారీని ఓవర్ టేక్ చేస్తుండగా లారీ టైరు తగలడంతో వారు అదుపుతప్పి కిందపడిపోయా రు. ఈ ఘటనలో ప్రశాంత్ అనే యువకుడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. శివ, రాజులకు స్వల్పంగాగాయపడ్డాడు. వెంటనే సమాచారం అందుకున్న గాంధీనగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. తలకు గాయాలైన ప్రశాంత్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా, మిగతా ఇద్దరు గాంధీలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసి ప్రశాంత్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి సాయంత్రం వారి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును గాంధీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## యువకుడి అదృశ్యం

**హయత్‌నగర్ :** ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమైన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన రమేష్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి మునగనూరు రామానుజన్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. రమేష్‌కుమార్ కుమారుడు చౌదరి కిషోర్‌కుమార్ (20) ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం 6గంటలకు చౌదరి కిషోర్‌కుమార్ ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లాడు. రాత్రి అయినా రాకపోవడంతో రమేష్‌కుమార్ సోమవారం ఉదయం తన కుమారుడు కనిపించడం లేదని హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### బాలిక..

**సైదాబాద్ :** ఈవెంట్‌లలో డ్యాన్స్ చేసే బాలిక కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సింగరేణికాలనీలో నివాసముండే జీహెచ్‌ఎంసీ కార్మికురాలు ఎరగదింట్ల అలివేలు, యాదగిరిల కుమార్తె మహేశ్వరి(16) ఈవెంట్‌లలో డ్యాన్సర్‌గా పని చేస్తున్నది. ఈనెల 18న ఈవెంట్‌కు పోతున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లింది. తిరిగి రాకపోవడంతో పాటు, ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి ఉండడంతో ఆమె ఆచూకీ కోసం వెదకగా లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పిల్లలపై పైశాచికం

- శివారు ప్రాంతాల్లో మైనర్లపై పెరుగుతున్న అఘాయిత్యాలు
- వెలుగులోకి కొన్ని మాత్రమే
- పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

**బాలానగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** నగర శివారు ప్రాంతాల్లో మైనర్ బాలికలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. వయస్సుతో నిమిత్తం లేకుండా కామాంధులు అత్యాచారానికి పాల్పడుతున్నారు. పిల్లలైతే బయటకు చెప్పరనే ధీమాతో అభం శుభం తెలియని చిన్నారులను లక్ష్యంగా చేసుకుని లైంగిక వేధింపులకు ఒడిగడుతున్నారు. కొందరు పిల్లలకు తాయిలాలు ఆశ చూపించి, బెదిరించి నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకెళ్లి లైంగికంగా వేధిస్తున్నారు. అపరిచితులకంటే పరిచయం ఉన్న వారే 93 శాతం మంది ఇలాంటి దారుణాలకు ఒడిగడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో కొందరు కుటుంబ సభ్యులే ఈ దురశ్చర్యలకు పాల్పడుతుండడం విస్తు గొలుపుతోంది. కొన్ని సంఘటనలు కుటుంబ సభ్యులు, స్థానికులు, బాధితుల ద్వారా బయటకు వస్తే.. మరి కొన్ని సంఘటనలు సెటిల్‌మెంట్ ముసుగులో బయటకు పొక్కకుండా మరుగునపడిపోతున్నాయి.



### అసోసియేషన్ సభ్యుడి వత్తాసు

బాలానగర్, దుండిగల్, జగద్గిరిగుట్ట తదితర ప్రాంతాలలో వెలుగు చూసిన ఈ సంఘటనలు బాలికలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. తమ వారెవరో కామాంధులెవరో తెలుసుకోలేకపోతున్నారు. ఇటీవల బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతంలో ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన ఓ వ్యక్తికి స్థానిక అసోసియేషన్ సభ్యుడు వత్తాసు పలికాడు. బాధితురాలి తల్లిదండ్రులతో రాజీ కుదుర్చి కొంత డబ్బు ఇచ్చినట్లు సమాచారం.

ఇలాంటి సంఘటనలు కేవలం బాలానగర్ ప్రాంతంలోనే కాదు మరికొన్ని ప్రాంతాలలో వెలుగు చూస్తున్నా తమ పరువు పోతుందేమోనని బాధితుల తల్లిదండ్రులు పోలీసుకు ఫిర్యాదు చేయడం లేదు.

### షీటీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

పిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్న నేపథ్యంలో ఇతరులు తమతో మెలిగే తీరు ఎలా ఉండాలి? వారి స్పర్శ ఎలా ఉంటే తల్లిదండ్రులకు చిన్నారులు సమాచారం ఇవ్వాలి.. లైంగిక వేధింపుల విషయంలో బాలికలకు ఎలాంటి సూచనలు చేయాలనే విషయాలను సైబరాబాద్, షీటీం పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. పిల్లలు అప్రమత్తంగా ఉండేలా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలి. తమతో పెద్దలు, సన్నిహితులు, అపరిచితులు వ్యవరించే తీరుపై అప్రమత్తంగా ఉండాలి. ఈ విషయాలపై పిల్లలకు తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని పోలీసులు చెబుతున్నారు.

### ఫిర్యాదు చేయండిలా..

చిన్నారులు లైంగిక వేధింపులకు గురైతే సైబరాబాద్ భద్రతా కేంద్రాన్ని నేరుగా సంప్రదించి సహాయం పొందవచ్చు.

పోలీస్ - **100**

చైల్డ్‌లైన్ - **1098**

సైబరాబాద్ షీటీం వాట్సాప్ నంబరు - **9690617444**

బాలానగర్ షీటీం - **9490617349**

ఈమెయిల్:sheteam.cyberabad@gmail.com

ఫేస్‌బుక్: sheteam.cyberabad

ట్విటర్: cyberabadpolice

### అపరిచితులతో వెళ్లొద్దు

- పెద్దలు పట్టుకునే తీరు సౌకర్యవంతంగా ఉండాలి.
- భయం, బాధ కలిగించేలా ఉండకూడదు. ఎవరైన అనవసరంగా తాకేందుకు అవకాశం ఇవ్వకూడదు.
- అపరిచితులను కౌగిలించుకోవద్దు. అలాంటి వారు కౌగిలి కోసం ప్రయత్నిస్తే తప్పని సరిగా తిరస్కరించాలి.
- ఏదైనా అనుకోని సంఘటన జరిగితే ఎలా తప్పించుకోవాలి? లైంగిక వేధింపులకు గురయ్యే సమయంలో ఎలా వ్యవహరించాలి? అనే విషయాలను తల్లిదండ్రులు తరచూ పిల్లలకు చెబుతుండాలి.
- అనుకోని సంఘటన జరిగితే కేకలు వేస్తూ ఆ ప్రాంతం నుంచి లేదా ఆ వ్యక్తి నుంచి దూరంగా పరుగెత్తాలి.
- సమీపంలో ఎవరైనా ఉన్నారో గమనించి సహాయం కోసం అర్థించాలి. తమకు ఎదురైన అనుభవం వెంటనే తల్లి తండ్రులకు చెప్పాలి.
- అపరిచితుల వెంట వెళ్లొద్దు.
- తెలిసిన వ్యక్తులు దూర ప్రాంతానికి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తే అంగీకరించొద్దు.



### బాలికలను వేధిస్తే పోక్సో కేసు



తల్లిదండ్రులు పిల్లలపట్ల అప్రమత్తంగా ఉండాలి. స్కూల్, ట్యూషన్, మార్కెట్‌కు వెళ్లినా వారిని ఓ కంట కనిపెట్టాలి. ఎవరైనా వేధిస్తున్నట్లు తెలిస్తే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి. బాలికలను వేధిస్తున్న వారిపై పోక్సో కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం.

- నర్సింహరావు, సీఐ, బాలానగర్

### అఘాయిత్యాలపై 9490617349 కు ఫోన్ చేయండి



పిల్లలు అపరిచితుల బారిన పడకుండా అప్రమత్తంగా ఎలా ఉండాలో తల్లిదండ్రులు అవగాహన కల్పించాలి. మంచి, చెడు స్పర్శలు ఎలా ఉంటాయో వారికి వివరించాలి. అనుకోని సంఘటన జరిగితే ఎలా తప్పించుకోవాలో పిల్లలకు చెప్పాలి. అఘాయిత్యానికి గురైతే వెంటనే షీటీంకు సమాచారం ఇవ్వాలి. జీడిమెట్ల, బాలానగర్, సనత్‌నగర్, జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ల పరిధిలో సంఘటనలపై సమాచారం ఇవ్వడానికి 9490617349 నంబర్‌కు ఫోన్ చేయవచ్చు

- రమావత్ సుశీల, బాలానగర్ డివిజన్ షీటీం ఇన్‌చార్జి

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే గాంధీ

**హైదర్‌నగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్‌నగర్‌లోని కాలనీలో సగర సంఘం కమ్యూనిటీహాల్ మొదటి అంతస్తు భవనాన్ని సోమవారం కార్పొరేటర్ రోజాదేవితో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కులాల శ్రేయస్సు కోసం ప్రభుత్వం పాటుపడుతుందని, నిబద్ధత క్రమశిక్షణకు మారుపేరైన సగరుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో సగర కులస్థులతో తనకు అవినాభావ సంబంధాలు ఉన్నాయని చెప్పారు. ఇతర కుల సంఘాలకు సగర సంఘం వారు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. నిరంతరం తాను నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెడతానని అందులో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తు వస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరు తనకు మద్దతు తెలిపి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు రుణపడి ఉంటూ అభివృద్ధికి అధిక ప్రాధ్యానత ఇస్తు ముందుకెళ్తున్నామని తెలిపారు. సందర్భంగా సగర మహిళలకు కుట్టు శిక్షణకు కుట్టు మిషన్లు ఇవ్వాల్సిందిగా కోరగా దానికి ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం సగరసంఘం ప్రతినిధులు మాట్లాడుతూ అడిగిన వెంటనే ఎమ్మెల్యే సగర సంఘం భవనానికి నిధులు కేటాయించి సహకరించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కానీ శ్రీనివాస్‌సాగర్, సగర ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆస్కానీ మారుతీ సాగర్, సగర సంఘం అధ్యక్షుడు ఆస్కానీ కొండయ్యసాగర్, కోశాధికారి రాజేష్ సాగర్, రాష్ట్ర నాయకులు రామ్‌సాగర్, రమేష్‌సాగర్, కేపీ రాములుసాగర్, రాములుసాగర్, సత్యనారాయణసాగర్, సగర మహిళా సంఘం అధ్యక్షురాలు కుసుమసాగర్, కోశాధికారి జ్యోతిసాగర్ తదితరులు పాల్గొన్నారు.



సగర సంఘం భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, సగర సంఘం నాయకులు

## అత్యున్నత స్థాయి పరిశోధనలే లక్ష్యం

- ఐఐటీహెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి

**కంది, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** దేశంలో మొదటి నికాన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) హైదరాబాద్‌లో సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నికాన్ ప్రతినిధులు, ఐఐటీ హెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. మైక్రోస్కోపీ టెక్నాలజీలో అత్యున్నత స్థాయి పరిశోధనలు నిర్వహించే లక్ష్యంతో నికాన్ ఇండియా ఐఐటీ-హెచ్ సహకారంతో నికాన్ సెంటర్‌కు శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, నిపుణులు, విద్యార్థులకు అధునాతన మైక్రోస్కోపీ టెక్నాలజీని ఈ సెంటర్ పరిచయం చేస్తుందని ఈ కేంద్ర సమన్వయకర్త డాక్టర్ శౌర్యదత్త గుప్తా అన్నారు. మానవ కణజాలాన్ని వివిధ స్థాయిల్లో అధ్యయనం చేసేందుకు ఇక్కడ ఉన్న అత్యధిక రిజల్యూషన్ ఇమేజింగ్ పరిజ్ఞానం తోడ్పడుతుందన్నారు. కణ జీవ శాస్త్రంతో పాటు పలు శాస్త్ర రంగలకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానం ఈ సెంటర్‌లో అందుబాటులో ఉంటుంది. ఎన్‌ఎస్‌పీఏఆర్సీ సూపర్ ఇమేజింగ్‌తో కూడిన ఏఎక్స్ఆర్ పాయింట్ స్కానింగ్ సిస్టమ్ వంటి ఆధునిక పరికరాలను ఈ కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సెంటర్ ఏర్పాటుతో అన్వేషణాత్మక పరిశోధనలకు, కొత్త ఆవిష్కరణలకు ఏంతో అవకాశం ఉంటుందని, పరిశోధకులతో పాటు విద్యార్థులకు కూడా ఈ కేంద్రం ఎంతనో తోడ్పడుతుందని ఐఐటీ-హెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి తెలిపారు.




కందిలోని ఐఐటీ-హెచ్‌లో ఒప్పంద పత్రాలను చూపుతున్న నికాన్ ప్రతినిధులు, ఐఐటీ హెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి

### వాతావరణ మార్పులతో

# ఫీవర్ ఆస్పత్రికి రోగుల తాకిడి

- వైరల్ ఫీవర్, గొంతునొప్పి, దగ్గు, జలుబుతో ఇబ్బందులు
- చలికాలంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యుల సూచన

**బర్కత్‌పుర, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** వాతావరణంలో వచ్చిన మార్పులు, చలి తీవ్రత పెరగడంతో ప్రజలు జ్వరాల బారినపడుతున్నారు. ఉష్ణోగ్రతలు తగ్గిపోవడంతో వైరల్ ఫీవర్ బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. రాత్రి, ఉదయం వేళల్లో చలి తీవ్రంగా ఉండడంతో ప్రజలు వైరల్ ఫీవర్‌తో పాటు దగ్గు, జలుబు బారిన పడుతున్నారు. నల్లకుంటలోని ఫీవర్ ఆస్పత్రి జ్వర పీడితులతో కిటకిటలాడుతోంది. ఫీవర్ ఆస్పత్రిలో సోమవారం 568 మంది ఓపీ రిజిస్ట్రేషన్ కాగా వారిలో అత్యధిక శాతం వైరల్ ఫీవర్ బాధితులే ఉన్నారు. తీవ్ర జ్వరంతో బాధపడుతున్న 12 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఆస్పత్రిలో ప్రస్తుతం వంద మంది రోగులు ఇన్‌పేషంట్లుగా చికిత్స పొందుతున్నారు. డెంగ్యూ కేసులు కూడా నమోదవుతున్నాయి. శనివారం మూడు, సోమవారం మరో మూడు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి.

చలి తీవ్రత వల్ల వృద్ధులు, చిన్నారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. కాచి వడబోసిన నీటిని తాగాలని, బయట ఆహార పదార్థాలు తీసుకోవద్దని సూచిస్తున్నారు. డిసెంబర్ నెలలో చలి తీవ్రత మరింత పెరిగే ప్రమాదం ఉందని, గుండె జబ్బులు, ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారు జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నారు.



ఫీవర్ ఆస్పత్రిలో రోగుల రద్దీ

### వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తలు పాటించాలి

వృద్ధులు, చిన్నారులు తగు జాగ్రత్తలు తీసుకోకుంటే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. చలికాలంలో వృద్ధులు, గుండె జబ్బులతో బాధపడే వారు వాకింగ్‌కు వెళితే తప్పనిసరిగ్గా మాస్క్ ధరించాలి. చలికాలం లో అందరూ జాగ్రత్తలు పాటించాలి. జ్వరం, దగ్గు సమస్యలు ఉన్నవారు వెచ్చని వాతావరణంలో ఉండాలి. అవసరమైతేనే బయటకు వెళ్లాలి. శీతల పానియాలు, ఐస్‌క్రీమ్‌లకు దూరంగా ఉండాలి. బయటకు వెళ్లినప్పుడు చెవిలో దూది తప్పనిసరిగ్గా పెట్టుకోవాలి.

- డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఫీవర్ ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్



నటి, కళాకారిణి శోభన నృత్యప్రదర్శన

## సీసీఆర్‌టీలో ఆకట్టుకున్న సంగీత సమారోహ్

**రాయదుర్గం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** మాదాపూర్‌లోని సీసీఆర్‌టీలో పండిత్ మోతీరామ్, పండిత్ మణిరామ్ సంగీత్ సమారోహ రెండో రోజు సోమవారం కనులపండువగా సాగింది. పండిత్ జస్‌రాజ్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 52వ పండిత్ మోతీరామ్, పండిత్ మణిరామ్ సంగీత సమారోహ కళాకారుల అద్భుత ప్రదర్శనలు వీక్షకులను మంత్రముగ్దులను చేశాయి. భరతనాట్యం, కర్ణాటక గాత్ర సంగీతంతో కళాకారులు ప్రదర్శించిన నాట్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. పద్మశ్రీ అవార్డు గ్రహీత నటి శోభన భరతనాట్య ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. రిషి, మహిమ, రిషిశంకర్ ఉపాధ్యాయ పాటలు ఆకట్టుకున్నాయి.

## పాఠశాలల్లో సదుపాయాలను మెరుగుపరచాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్ సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** హైదరాబాద్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో సదుపాయాలను మెరుగుపరచాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. హాస్టళ్లలో శానిటేషన్, కిచెన్, స్టోర్‌రూమ్‌ల నిర్వహణ బాగుండాలని, లేదంటే వార్డెన్లు, ప్రిన్సిపాళ్లపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో వసతి గృహాల నిర్వహణపై వార్డెన్లు, ప్రత్యేక అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్, స్టోర్‌రూమ్, భోజనశాల, వంటగది నిర్వహణ పనితీరుపై వందమార్కులు కేటాయించామని, 75 శాతం కంటే తక్కువ వచ్చిన వార్డెన్లు, ప్రిన్సిపాళ్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనితీరు మెరుగుపరుచుకోని అధికారులను విధుల నుంచి సస్పెండ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రత్యేక అధికారులు ప్రతి వారం తమకు కేటాయించిన హాస్టళ్లను తనిఖీ చేసి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**రాయదుర్గం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):** ల్యాంకోహిల్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాయిఐశ్వర్య, ల్యాంకోహిల్స్, జైన్‌హౌసింగ్, ఖాజాగూడ, చిత్రపురికాలనీ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

## పోక్సో కేసులో నిందితుడికి జైలు, జరిమానా

**రంగారెడ్డి కోర్టులు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి):** ప్రేమ పేరుతో ఓ బాలికను వేధించి అసభ్యంగా ప్రవర్తించి, లైంగికదాడికి పాల్పడిన నిందితుడు మహ్మద్‌కు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 5వేల జరిమానాతో పాటు బాధితురాలికి లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎంకే పద్మావతి తీర్పు చెప్పారు. పీపీ సునీత బర్ల కథనం ప్రకారం బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిందితుడు మహ్మద్ ఓ బాలికను ప్రే మపేరుతో వేధించడమే కాకుండా అసభ్యంగా ప్రవర్తించి లైంగికదాడికి పాల్పడ్డాడు. కేసు నమోదు చేసి న బాలాపూర్ పోలీసులు సాక్ష్యాధారాలతో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యులను విచారించిన పోక్సో కోర్టు న్యాయమూర్తి పద్మావతి నిందితుడికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 5 వేల జరిమానాతో పాటు బాధితురాలికి లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని తీర్పు చెప్పారు.

### మరో కేసులో..

ఓ బాలికపై దాడికి యత్నించిన నిందితుడికి జైలు, జరిమానాతో పాటు బాధితురాలికి నష్టపరిహారం చెల్లించాలని తొమ్మిదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి హరీష్ తీర్పు చెప్పారు. పీపీ నరేష్‌కుమార్ కథనం ప్రకారం.. యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో వరికుప్పల మహేష్ అనే యువకుడు ఓ బాలికను మభ్యపెట్టి అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా లైంగికదాడికి పాల్పడ్డాడు. నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు సాక్ష్యాధారాలతో సహా కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. సాక్షులను విచారించిన తొమ్మిదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి హరీష్ నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 25వేల జరిమానాతో పాటు బాధితురాలికి రూ. 5లక్షల నష్టపరిహారం చెల్లించాలని తీర్పు చెప్పారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

## చెత్తను తొలగించిన సిబ్బంది


చెత్తను తొలగించిన పారిశుధ్య సిబ్బంది

పేట్ బషీరాబాద్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లో చెత్తను తొలగించాలని 'ఆంధ్రజ్యోతి'లో సోమవారం ప్రచురితమైన కథనానికి కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులు స్పందించారు. డివిజన్ పరిధిలోని రాఘవేంద్రకాలనీ నుంచి రుక్మిణి ఎస్టేట్ దేవాలయానికి వెళ్లే దారిలో పేరుకుపోయిన చెత్త, కుక్కల స్వైర విహారం అనే కథనానికి స్పందించి చెత్తను తొలగించారు.

## చక్కని చేతిరాతతో మంచి మార్కులు సాధించవచ్చు

పేట్ బషీరాబాద్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని గిరినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జితేందర్ అండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా ల్యూసిడా చేతిరాత శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య మాట్లాడుతూ ల్యూసిడా హ్యాండ్ రైటింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పిల్లలకు మేలు జరుగుతుందని, తద్వారా చేతిరాత గుండ్రంగా రాయడంతో మంచి మార్కులను సంపాదించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం వారం రోజుల పాటు పాఠశాలలో జరుగుతుందని, విద్యార్థులు నిపుణులు చెబుతున్న విషయాలను చక్కగా గమనించి వంటపట్టించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జితేందర్ అండ్ రైటింగ్ అకాడమీ డైరెక్టర్ వంపు మల్లయ్య, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ అటవీ భూముల్లో... అక్రమ వెంచర్లు, గెస్ట్‌హౌస్‌లు!

- శిథిలావస్థలో ఫారెస్ట్ భవనం
- పట్టించుకోని అధికారులు

జీడిమెట్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అత్యంత విలువైన అటవీ భూములు కబ్జాకు గురవుతున్నాయి. గాజులరామారం, లాల్‌సాబ్‌గూడ, సూరారం శ్రీకృష్ణనగర్, సర్వే నంబర్ 190లో విశ్వకర్మ కాలనీ ప్రాంతాలను ఆనుకుని ఉన్న అటవీ భూములు పెద్దఎత్తున కబ్జాకు గురయ్యాయని స్థానికులు పేర్కొంటున్నారు. వీటిని రక్షించాల్సిన కొందరు అధికారులు, ఇతర సిబ్బంది కబ్జాదారులకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు ప్రజాప్రతినిధుల అండతో కోట్ల రూపాయల అటవీ భూములను ఈ శాఖ సిబ్బంది సహకారంతో కబ్జాచేసి కాలనీలను నిర్మించారు.

ఇటీవలకాలంలో అటవీశాఖ అధికారులు ఎలాంటి సర్వే నిర్వహించకుండా సరిహద్దులను నిర్ణయించారు. ఆ సమయంలో పెద్దఎత్తున స్థలాన్ని వదిలేసి సరిహద్దులు ఏర్పాటు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పక్కాగా ఏడీ సర్వే చేసి సరిహద్దులు నిర్ణయిస్తే అసలు విషయం వెలుగులోకి వస్తుందని తెలుస్తోంది. కొందరు అటవీ స్థలంలో వెంచర్ వేస్తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా గాజులరామారం, లాల్‌సాబ్‌గౌడ్, క్రిష్ణానగర్ ప్రాంతంలో కొందరు ప్రజాప్రతినిధులు గెస్ట్‌హౌజ్‌లు నిర్మించినా,


శిథిలావస్థలో ఉన్న సూరారం ఫారెస్ట్ భవనం

స్థలాన్ని కబ్జాచేసినా రెవెన్యూ, అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. లాల్‌సాబ్‌గూడ ప్రాంతంలో ఓ బడా సంస్థ ఫారెస్ట్ స్థలాలను కబ్జాచేసినట్లు తెలుస్తుంది. ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు నడుస్తున్నా కబ్జాలు ఆగటం లేదు. దశాబ్దాల క్రితం సూరారం ప్రధాన రహదారిపై నిర్మించిన అటవీ భవనం శిథిలావస్థలో ఉన్నా పట్టించుకునేవారు కరువయ్యారు. ఫలితంగా విశాలమైన ఈ భవనం స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేయగా, మిగిలిన కొద్ది స్థలాన్ని మరికొందరు స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

వీటన్నింటిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని, సూరారంలో నిరుపయోగంగా ఉన్న భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని, కబ్జాకు గురైన ఫారెస్ట్ స్థలాలను పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

### కబ్జా కాకుండా పరిరక్షిస్తాం

అటవీ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ఫారెస్ట్ ల్యాండ్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశాం. గతంలో కొంత భూమి కబ్జాకు గురైనట్లు తెలుస్తోంది. రెవెన్యూ అధికారులు ఏడీ సర్వే చేస్తే కబ్జాకు గురైన స్థలం వెలుగులోకి వస్తుంది. అదేవిధంగా సూరారం ఫారెస్ట్ భవనం శిథిలావస్థకు చేరింది వాస్తవం. ఇప్పటికే ఉన్నతాధికారులకు పక్కా భవనం నిర్మించాలని సూచించామని, నిధులు మంజూరు కాగానే భవన నిర్మాణం చేపడతామని చెప్పారు.

- ఎం.లక్ష్మణ్, ఫారెస్ట్ రేంజర్, దూలపల్లి


రెవెన్యూ విభాగంలో దరఖాస్తులు, ఇతర రికార్డుల పత్రాలు

## సర్కిల్ కార్యాలయం.. రికార్డుల భద్రతకు లేదు స్థలం

కుత్బుల్లాపూర్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో రికార్డులను భద్రపరిచే స్థలమే లేనట్లుంది. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులతో పాటు అధికారులు, సిబ్బంది రూపొందించిన రికార్డులను జాగ్రత్తగా చూసుకోవాల్సి ఉండగా వాటిని ఎక్కడ పడితే అక్కడ గాలికొదిలేస్తున్నారు. రికార్డులను భద్రపర్చేందుకు స్థలమే లేదన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. దరఖాస్తులు, రెవిన్యూ రికార్డులు టేబుళ్ల కింద దర్శనమిస్తున్నాయంటే అధికారులు పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మరోసారి ఇలా జరుగకుండా చూడాలని కార్యాలయానికి వచ్చే వారు సూచిస్తున్నారు.



## చెత్త పక్కనే క్యాంటిన్

జగద్గిరిగుట్ట కూరగాయాల మార్కెట్ ప్రాంతంలోని ఐదు రూపాయల భోజన అన్నపూర్ణ క్యాంటిన్ చుట్టూ చెత్త చెదారం పేరుకొని అశుభ్రంగా తయారైంది. అధికారులు క్యాంటిన్ బాగోగులు పట్టించుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- జీడిమెట్ల, (ఆంధ్రజ్యోతి)

# శిథిలావస్థలో మొబైల్ టాయిలెట్లు

కుత్బుల్లాపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛనగరంగా తీర్చాలంటే బహిరంగ మల, మూత్ర విసర్జనను నియంత్రించడం ప్రధాన ఘట్టం. ఇందుకోసం గత ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో శాశ్వత టాయిలెట్లను ఏర్పాటు చేయగా, మరి కొన్ని ప్రదేశాల్లో స్థలాలు లేక మొబైల్ టాయిలెట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గ్రేటర్ పరిధిలోని కుత్బుల్లాపూర్ సర్కిల్ 25లో పదుల సంఖ్యలో మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేసింది. వాటిని అందుబాటులోకి తెచ్చిన కొన్నాళ్లు వాటి నిర్వహణ సక్రమంగానే జరిగింది.

ప్రస్తుతం సరైన నిర్వహణ లేక పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో దూర ప్రాంతాలు ప్రయాణించే వాహనదారులు ఎలా చేయాలో తెలియక బహిరంగ మూత్ర, మల విసర్జన చేయక తప్పడంలేదు. కుత్బుల్లాపూర్ డివిజన్, జీడిమెట్ల డివిజన్లలో ఈ టాయిలెట్స్ ఎక్కడ కూడా పని చేయక నిరుపయోగంగా మారాయి. కానీ సర్కిల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన టాయిలెట్ కూడా అధ్వాన్నంగా మారిందంటే అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మొబైల్ టాయిలెట్లను అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

### టెండర్లు రద్దయ్యాయి

ఈ విషయంపై సర్కిల్ వైద్యాధికారి కవితను వివరణ కోరగా.. మొబైల్ టాయిలెట్ల నిర్వహణ చూసే టెండర్లు ఇప్పటికే రద్దయ్యాయి. వాటిని తీసేసి అవసరమై ప్రాంతాల్లో శాశ్వతంగా ఏర్పాటు చేసేందుకు జోనల్ కార్యాలయంలో కార్యాచరణ రూపొందుతుందన్నారు.


సర్కిల్ కార్యాలయం ఎంట్రెన్స్ వద్ద నిరుపయోగంగా ఉన్న టాయిలెట్


మానసాదేవి హోమంలో సినీ నటుడు సుమన్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్,

## ఘనంగా మానసాదేవి హోమం

నిజాంపేట్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతీనగర్‌లోని పట్టాభి రామాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని గౌరీ శంకరస్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మానసాదేవి హోమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ హోమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, సినీ నటుడు సుమన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్‌రెడ్డి ,సెక్రటరీ ధన్‌రాజ్ యాదవ్, అరవింద్, వెంకట్‌రెడ్డి, రంగారెడ్డి, రాములు, రవీందర్, తులసీదాస్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మజీ మాడుగుల, నాగఫణి శర్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


చింతల్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణదారులకు జరిమానా

## ఫుట్‌పాత్ ఆక్రమణదారులపై ట్రాఫిక్ పోలీసుల కొరడా

కుత్బుల్లాపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఐడీపీఎల్, చింతల్, షాపూర్‌నగర్, జీడిమెట్ల, సూరారం తదితర ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణదారులపై ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. సోమవారం చింతల్ ప్రధాన రహదారిలోని ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేసిన చిరు వ్యాపారులకు జరిమానాలు విధించారు. మరోసారి ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



కుత్బుల్లాపూర్ డీసీ నర్సింహకు సమస్యను వివరిస్తున్న ప్రజలు

## సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో ఫిర్యాదు

కుత్బుల్లాపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం జరిగిన ప్రజావాణికి ఏడు దరఖాస్తులు అందినట్లు ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డిలు తెలిపారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ నుంచి టౌన్ ప్లానింగ్, ఒకటి రెవెన్యూకు సంబంధించిన దరఖాస్తులు అందాయని, అలాగే గాజులరామారం సర్కిల్‌లో ఒకటి టౌన్ ప్లానింగ్‌కు, నాలుగు ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి పలువురు దరఖాస్తు చేసినట్లు తెలిపారు.

### జలమండలి కార్యాలయంలో..

పేట్‌బషీరాబాద్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి) : జలమండలి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటల సర్కిళ్ల పరిధిలోని పలు బస్తీలు, కాలనీలకు చెందిన ప్రజలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను అధికారులకు అందజేశారు. ప్రజావాణిలో ఏడు ఫిర్యాదులు అందగా వాటిలో రెండు మురుగునీరు, ఒకటి బోర్‌వెల్, నాలుగు కాలనీల్లో మంచినీరు సరిగా రావడంలేదని జీఎంకు వినతిపత్రం అందజేశారు. గాజులరామారంలోని మల్లారెడ్డినగర్‌లో నీటిసమస్య తీవ్రంగా ఉందని వినతిపత్రాన్ని అందజేయడంతో స్పందించిన జీఎం త్వరలోనే నీటి సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు.


చెత్తసేకరణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న గూడ ఐలయ్య

## చెత్త సేకరణ కేంద్రం వద్ద క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

జీడిమెట్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట డంపింగ్ యార్డులో కార్మికులకు మౌలిక వసతులు, క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య అన్నారు. సోమవారం రాంకీ చెత్త సేకరణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్మికులు ట్రాలీ వెంబడి ఉండి చెత్త సేకరిస్తారని వారికి అల్పాహారం, భోజన సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మొత్తం 400 మంది కార్మికులు ఇక్కడ పనిచేస్తుంటారని అన్నారు. జీహెచ్‌ఎంసీ, రాంకీ అధికారులు క్యాంటిన్ ఏర్పాటుకు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఐదు రూపాయాల భోజన ఏర్పాటుకు చొరవ చూపాలని తెలిపారు. ఈ సమస్యలను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హన్మంతరెడ్డిల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఎం.జనార్ధన్, కార్మికులు దాసు, కృష్ణ, ఎల్లయ్య, రాంకీ కార్మికులు పాల్గొన్నారు.


బౌరంపేటలో రోడ్డు నిర్మిస్తున్న దృశ్యం

## ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభం

దుండిగల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట గ్రామం నుంచి వెళ్లే ప్రధాన రహదారిలో జలమండలి అధికారులు పైప్‌లైన్ వేసి వదిలి వేయడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి రోడ్డు నిర్మాణం కోసం 17వ వార్డు జనరల్ ఫండ్ నుంచి బిల్లు పెట్టినప్పటికీ, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఇటీవల రోడ్డు గుంతల్లో నిలిచిన నీటిలో బీజేపీ ఆధ్వర్యంలో వరి నాట్లువేసి, రోడ్డు వేయాలని నిరసన తెలియచేస్తూ అధికారులను డిమాండ్ చేశారు. దీంతో స్పందించిన అధికారులు రోడ్డు పనులను ప్రారంభించారు. దీంతో బౌరంపేట పరిసర ప్రాంతాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, పనులు జరగడానికి సహకరించిన కమిషనర్, ఏఈలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, గడిలా సత్యనారాయణ, సీహెచ్ మల్లేష్, పీసరి శేఖర్ రెడ్డి, శ్రీకాంత్, సంజీవరెడ్డి, నరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమామహేశ్వరస్వామి కల్యాణం

షాపూర్‌నగర్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని సూరారంలోని ఉమామహేశ్వర ఆలయంలో ధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్ ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణమహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హంపి పీఠాధిపతులు శ్రీవిద్యారణ్య భారతి స్వామీజీతో పాటు రేర చైర్మన్ సత్యనారాయణ, బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, కేంద్రమాజీ మంత్రివర్యులు సర్వే సత్యనారాయణలు పాల్గొన్నారు. వీరితో పాటు కల్యాణ మహోత్సవంలో కార్పొరేటర్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్‌రెడ్డి, సూరారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్, పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

షాపూర్‌నగర్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా షాపూర్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని సూరారం 11కేవి రాజీవ్ గాంధీనగర్ ఫీడర్‌లో 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, దీంతోరాజీవ్‌గాంధీనగర్, శివాలయనగర్, మెట్‌కానీగూడచ ఏరియాల్లో సరఫరాను నిలిపివేస్తున్నట్లు షాపూర్‌నగర్ సబ్‌స్టేషన్ ఏఈ ఇఎస్‌ఆర్. క్రిష్ణ తెలిపారు. ప్రజలు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని కోరారు.

## పాఠశాలల్లో సదుపాయాలను మెరుగుపరచాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో సదుపాయాలను మెరుగుపరచాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. హాస్టళ్లలో శానిటేషన్, కిచెన్, స్టోర్ రూమ్‌ల నిర్వహణ బాగుండాలని, లేదంటే వార్డెన్లు, ప్రిన్సిపాళ్లపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో వసతి గృహాల నిర్వహణపై వార్డెన్లు, ప్రత్యేక అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్, స్టోర్‌రూమ్, భోజనశాల, వంటగది నిర్వహణ పనితీరుపై వంద మార్కులు కేటాయించామని, 75 శాతం కంటే తక్కువ వచ్చిన వార్డెన్లు, ప్రిన్సిపాళ్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనితీరు మెరుగుపరుచుకోని అధికారులను విధుల నుంచి సస్పెండ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

ప్రత్యేక అధికారులు ప్రతివారం తమకు కేటాయించిన హాస్టళ్లను తనిఖీ చేసి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు.



టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ఉస్మానియా వర్సిటీ గేట్లు రాత్రి తొమ్మిది వరకు ఓపెన్

హైదరాబాద్ సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన గేట్లను రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంచాల్సిందిగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం.కుమార్ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థుల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వీసీ కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉస్మానియా వర్సిటీ ప్రధాన గేట్లు (ఎన్‌సీసీ వైపు, పోలీస్‌స్టేషన్ వైపు) రాత్రి 8 గంటలకు మూసివేస్తుండగా.. తాజా నిర్ణయంతో మరో గంట అదనంగా వాహనాల రాకపోకలకు అవకాశం కల్పించారు. రామంతాపూర్ వైపుగా ఉన్న రవీంద్రనగర్ కాలినడక ద్వారం నుంచి కూడా రాకపోకలకు ఉదయం, సాయంత్రం కొంత వెసులుబాటు కల్పించారు. ఓయూలో పలు నిర్మాణాలు జరుగుతుండడంతో అక్కడే నివాసముంటున్న కూలీల పిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు వీలుగా పాఠశాల సమయానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలి : బీజేపీ

దుండిగల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లి సర్వే నంబరు 227లో 2009 నుంచి 353 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు, అక్రమ రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి.

రెవెన్యూ అధికారులు వీటిపై తగు చర్యలు తీసుకొని భూమిని కాపాడాలని బీజేపీ నాయకుడు ఆకుల సతీష్, అరుణ్‌రావు, ఈశ్వర్ రెడ్డి, కుమార్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌లు ప్రజావాణిలో భాగంగా డీఆర్‌ఓ హరిప్రియ, లా అధికారి చంద్రావతికి వినతి పత్రం సమర్పించారు. బహదూర్‌పల్లిలో దాదాపు రూ. 2 వందల కోట్లు విలువ చేసే 100 ఎకరాల ప్రభుత్వ భూమిని కోర్టు పరిధిలో ఉండగా రెవెన్యూ, ఎస్‌ఆర్‌ఓ అధికారులు ఏవిధంగా రిజిస్ట్రేషన్ చేస్తారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని అధికారులను వారు కోరారు.

### బందంకుంట చెరువు ఆక్రమణ

బాచుపల్లి సర్వే నంబరు 253ను చూపిస్తూ బందంకుంట చెరువు ఎఫ్‌టీఎల్ (ఆర్ 10, 11, 12)లను ఆక్రమించారని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. నిజాంపేట్ మున్సిపల్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా చెరువు లేదని రిపోర్టు ఇస్తూ, టీఎస్ 'బీపాస్ ద్వారా అనుమతులు ఇచ్చారని అందులో పేర్కొన్నారు. ఆ చెరువును ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణం చేస్తున్న విజన్ కన్‌స్ట్రక్షన్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సతీష్ కోరారు.


జిల్లా డీఆర్‌ఓకు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

### పబ్‌ను మూసి వేయాలి

బాచుపల్లి టకీలా పబ్, గోల్డెన్ అండ్ బ్యారెల్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేయడమే కాకుండా సరైన అనుమతులు పొందకుండానే కమర్షియల్ కార్యక్రమాలకు వినియోగిస్తున్నారన్నారు. కేవలం మున్సిపల్ అధికారులు నోటీసులతో సరిపెడుతూ పబ్‌లకు సహకరించడంపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## 28, 29, 30 తేదీల్లో పారిశ్రామిక ఎగ్జిబిషన్

జీడిమెట్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడ ఇండస్ట్రియల్ అసోసియేషన్ హాల్ ఆవరణలో ఈనెల 28, 29, 30 తేదీల్లో 5వ పారిశ్రామిక ఉత్పత్తుల ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయి కిషోర్‌లు తెలిపారు. నగరంలోనే ఇది పెద్ద పారిశ్రామిక ఎగ్జిబిషన్ అని, ఈ ఎగ్జిబిషన్‌లో పెద్దఎత్తున స్టాల్స్ ఏర్పాటు చేసి అన్నిరకాల ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. పారిశ్రామికవేత్తలు, ప్రజలు, వ్యాపారస్తులు దీనిని వినియోగించుకోవాలని సూచించారు. ఎగ్జిబిషన్ తిలకించడానికి ఎలాంటి రుసుం చెల్లించనవసరం లేదని పేర్కొన్నారు.

## దీక్షా దివస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

దుండిగల్, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ఈ నెల 29న నిర్వహించే దీక్షాదివస్ కార్యక్రమ నిర్వహణపై గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు పార్టీ సన్నాహక సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు హాజరు కావాలని పార్టీ నాయకులు తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఆధ్వర్యంలో 26న జరిగే సమావేశానికి శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.